విలేకరులు కావలెను

TELANGANA VANI TELUGU DAILY  R N I No. APTEL/2012/53127

తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY  R N I No. APTEL/2012/53127





# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక







సంపుటి: 16 | సంచిక : 88 | శుక్రవారం 24. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## సింగరేణిలో భద్రతా పరికరాల కొరత.. కార్మికుల్లో ఆందోళన

**కొత్తగూడెం సింగరేణి, జూలై 23 (తెలంగాణ వాణి)**
సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు అవసరమైన వ్యక్తిగత భద్రతా పరికరాలు (పీ.పీ.ఈ.) తగినంతగా అందుబాటులో లేకపోవడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పని స్వభావానికి అనుగుణమైన రక్షణ పరికరాలు లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వారు పేర్కొంటున్నారు.
రోజువారీ విధుల్లో అవసరమయ్యే సాధారణ భద్రతా గ్లోవ్స్, ఇంపాక్ట్ గ్లోవ్స్, కట్-రెసిస్టెంట్ గ్లోవ్స్, ఎలక్ట్రికల్ ఇన్సులేటెడ్ గ్లోవ్స్, ఫుల్ బాడీ హార్నెస్‌లు (సేఫ్టీ బెల్ట్స్), సేఫ్టీ గ్లాసెస్, డస్ట్ మాస్కులు, ఎలక్ట్రికల్ సేఫ్టీ టూల్స్ వంటి పరికరాలు సరిపడా అందడం లేదని కార్మికులు తెలిపారు. సింగరేణిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతా పరికరాల కొరత తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. పలుమార్లు యాజమాన్యానికి వినతిపత్రాలు అందించినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన లేదని ఆరోపించారు. కార్మికుల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి ఉద్యోగికి వారి విధులకు అనుగుణంగా అవసరమైన




వ్యక్తిగత రక్షణ పరికరాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని సింగరేణి యాజమాన్యాన్ని, సంబంధిత భద్రతా అధికారులను కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## తెలంగాణ డీజీపీ కార్యాలయంలో రివాల్వర్‌తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య



**హైదరాబాద్ తెలంగాణ వాణి)**
తెలంగాణ డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న స్వామి తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. రాత్రి విధుల్లో ఉన్న స్వామి.. ఇవాళ ఉదయం 5.30 గంటల సమయంలో వాష్‌రూమ్‌కి వెళ్లి.. అక్కడే రివాల్వర్‌తో కాల్చుకున్నట్టు గుర్తించారు. బెట్టింగ్ యాప్‌లకు బానిసై, అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. " ఆత్మహత్య చేసుకుంటున్నాను. నా భార్య, పిల్లల్ని ఏమీ అనొద్దు. వాళ్లు మంచి వాళ్లు. చనిపోయిన తర్వాత దెయ్యం అయినా సరే.. వాళ్లను జాగ్రత్తగా చూసుకుంటా" అని స్వామి తన డైరీలో రాసుకున్న నోట్‌ను పోలీసులు గుర్తించారు. ఈ ఏడాది జులై 2 నుంచి డీజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ స్వామి.. స్వగ్రామం భువనగిరి జిల్లా చౌటుప్పల్.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదు?

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయింది
- ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉంది
- ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయి
- "నాకు రెండు ఓట్లు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు.. దానిపై ఫిర్యాదు ఇవ్వమనండి.
- తప్పుడు ఫిర్యాదు అయితే లోపల వేయిస్తా.
- కలెక్టర్‌కు దరఖాస్తు చేసి నా ఓటును బదిలీ చేయించుకున్నా.
- గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు.
- జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.
- హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది.
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు.





**హైదరాబాద్ తెలంగాణ వాణి)**
చారిత్రక ప్రాధాన్యం కలిగిన తెలంగాణ శాసనసభ భవనంలో జరుగుతున్న మరమ్మతు, పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రాంగణమంతా తిరిగి పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకుని, పలు సూచనలు చేశారు.శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్ , అద్దంకి దయాకర్ , బల్మూర్ వెంకట్ , ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ , జైవీర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## లంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్ జీ ఉద్యమం తరహాలో భారత్‌లో అలజడి కుట్ర

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- సీజేపీ ఆందోళనలకు కొన్ని బంగ్లాదేశ్ పార్టీలు సైతం మద్దతు
- నేపాల్ లో షేక్ హసీనా నివాసంపై ఎలా దాటికి పాల్పడ్డారో అదే తరహాలో ప్రధాని నరేంద్ర మోడీ దాడి
- పరీక్ష రాసిన ఒక్క విద్యార్థి కూడా నీట్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదు
- తెలంగాణలో నీట్?లో చాలా మందికి మంచి ర్యాంకులు వచ్చాయి.

## స్థిరాస్థి వేలం వ్యవహారంలో నిర్మాత బండ్ల గణేష్‌కు ఎదురుదెబ్బ...

- తన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేలం వేయడాన్ని సమర్థిస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు
- తీర్పును సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేత



## పీవీ ఆశయాలకు శాశ్వత చిరునామా వంగరలో విజ్ఞాన కేంద్రం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి
- పీవీ జీవిత విశేషాలు ప్రతిబింబించేలా గ్యాలరీ...
- దేశానికి అందించిన విశిష్ట సేవలను ప్రతిబింబించే అరుదైన చిత్రాలు,
- జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చే కేంద్రం..
- పీవీ తెలంగాణకే కాకుండా దేశానికి దిశానిర్దేశం చేసిన మహానేత.





## తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట కార్యాచరణ

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, జూలై 23 (తెలంగాణ వాణి):**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో తాగునీటి కొరత తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు దుమ్ముగూడెం నుంచి రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను నాగార్జునసాగర్ మెయిన్ బ్రాంచ్ కెనాల్ మీదుగా వైరా చెరువుకు తరలిస్తున్నారు. గురువారం డిప్యూటీ సీఎం నీటి తరలింపు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, జిల్లాలోని ప్రధాన చెరువులను వీలైనంత త్వరగా నింపాలని అధికారులకు సూచించారు.ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ జిల్లాలో ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఇరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబల్ ఏరినా సంస్థతో నాకు సంబంధం లేదు

- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు
- ఆ సంస్థ నిజంగానే తన బినామీ సంస్థ అయితే, అదే సంస్థతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఒప్పందాలు
- రాజ్‌భవన్ ముందు ధర్నా చేయాల్సింది పోయి కొడంగల్‌లో ధర్నా చేయడం రాజకీయ నాటకమే..
- రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్‌తో, రాత్రి బీజేపీతో ఉంటారు
- "కాంగ్రెస్‌కు ఒక మూట, బీజేపీకి రెండు మూటలు పంపుతున్నది రేవంత్ రెడ్డి పాలన"
- అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షకు కూడా తాను సిద్ధమే..
- ముఖ్యమంత్రి మోదీ పేరును ప్రస్తావించడానికి కూడా భయపడుతున్నారు








## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా జూలూరుపాడులో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**జూలూరుపాడు, జూలై 23 (తెలంగాణ వాణి):**
ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు గురువారం జూలూరుపాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి చండ్రుగొండ క్రాస్ రోడ్డు వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి



మాట్లాడుతూ, విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సామాజిక ఋగ్మతగా మారిన నిరుద్యోగం ??



నేడు దేశంలో యువతను అత్యధికంగా పీడిస్తున్న సామాజిక రుగ్మత నిస్సందే హంగా నిరుద్యోగమే. అత్యున్నత విద్యార్హతలు ఉన్నా కోట్లాది మంది యువతీ యువకులు ఉద్యోగావకాశాలు లేక ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు.147 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో సుమారు 371 మిలియన్ల మంది యువత ఉన్నారు. వారిలో దాదాపు 100 మిలియన్ల మంది నిరుద్యోగ రక్కసి కబంధ హస్తాల్లో చిక్కి విలవిల్లాడుతున్నారు విద్యార్హతలకు,నైపుణ్యాల కు తగ్గ ఉద్యోగం దొరకక, ఉపాధి కరువై,వయసు పెరిగే కొద్దీ తమ కాళ్లపై తాము నిలబడలేక,తల్లి దండ్రుల ఆశలను నెరవేర్చ లేక,ఉద్యోగ అన్వేషణలో తమ కుటుంబాలను అప్పు ల కుప్పగా మారుస్తు న్న మనే మానసిక వేదనతో సతమతమవుతూ కొంత మంది పిచ్చి వాళ్లుగా మరి కొంత మంది బలవన్మరణా లకు పాలుపడుతుండడం బాధాకరం.

### పట్టాలున్నాయి... కొలువులేవి?

1990వ దశకంలో దేశ అక్షరాస్యత రేటు 52.2% ఉండగా,ప్రస్తుతం పిఎల్ ఎఫ్ఎస్ సర్వే ప్రకారం 80.9%కు చేరింది.కానీ అక్షరాస్యత పెరిగిన కొద్దీ నిరుద్యోగం కూడా పెరుగు తోంది.ఇది మరే దేశంలోనూ కనిపించని విడ్డూరం.ఉత్తీర్ణు లై పట్టాలు తీసుకున్న లక్ష లాది మంది యువత "ఉత్త చేతులతో"ఇంటి ముఖం పడుతున్నారు.ఉపాధి కోసం కొంత మంది వ్యవ సాయం,తదితర అసంఘ టిత రంగాల్లో పని చేస్తున్నా స్థిరమైన ఉద్యోగం,ఆదా యం లేక నానా ఇబ్బందు లు పడుతున్నారు.

### నిరుద్యోగానికి ప్రధాన కారణాలు

1. విద్యా విధాన లోపం: ప్రాథమిక విద్య నుండి గ్రాడ్యుయేషన్ వరకు స్కిల్స్ లేని "రోట్ లెర్నింగ్"కే పరిమితమవుతున్నాం. అనలిటికల్,టెక్నికల్, ప్రాక్టికల్ లెర్నింగ్ లేకపోవడం వల్ల యువత ఆలోచనా పరిధి పెరగడం లేదు.
2. నైపుణ్యాల కొరత: భాషాపరమైన అవరోధాలు, ఇంటర్వ్యూ నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం లేకపోవ డం.కంప్యూటర్,టెక్నికల్ స్కిల్స్ లేకపోవడం వల్ల ప్రైవేట్ ఉద్యోగాలు చేజారి పోతున్నాయి.
3. ప్రభుత్వ ఉద్యోగాల మోజు:చాలామంది యువత జీవితమంతా ప్రభుత్వ కొలువు కోసమే కేటాయిస్తున్నారు.చివరకు ఏ ఉద్యోగం దొరక్క ఆత్మవి శ్వాసం కోల్పోతున్నారు.
4. సాంకేతికత ప్రభావం: ఏఐ రాకతో చాలా ప్రైవేట్ ఉద్యోగాలు పోతున్నాయి.తక్కువ ఉద్యోగాలు,ఎక్కువ పోటీ నెలకొంది.
5. ఇతరత్రా:బిజినెస్, రియల్ ఎస్టేట్,ఎంట్రప్రెన్యూ ర్షిప్ వంటి రిస్క్ ఉన్న రంగాల్లోకి యువత రాక పోవడం.జీడీపీలో విద్యకు తగిన బడ్జెట్ కేటాయించ కపోవడం ప్రధాన అవరో ధంగా భావించక తప్పదు.

### దేశానికి,కుటుంబానికి నష్టం

కుటుంబం,సమాజం, బంధువుల నుండి వచ్చే "ఉద్యోగం ఎప్పుడు?" అనే ఒత్తిడితో నిరుద్యోగ యువత మానసికంగా కుంగిపోతున్నారు. కండబలం,ఉడుకు రక్తం కలిగిన యువశక్తి ఖాళీగా ఉంటే నష్టం వ్యక్తులకు కుటుంబాలకే కాదు,దేశాని కి కూడాను.యువ మేధస్సు ను వాడుకోకుండా ప్రపంచ వేదికపై విజయకేతనాన్ని ఎగరవేయలేక పోతూ దేశాభివృద్ధికి దోహదం చేయలేక పోతున్నాం.ప్రపంచ వేదిక పై "ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ"గా డప్పు కొట్టుకునే ప్రభుత్వా నికి 100 మిలియన్ల నిరు ద్యోగ యువత గుండె చప్పుడు వినబడకపోవడం విడ్డూరమేననే బుద్ధిజీవుల మాటలతో ఏకీభవించక తప్పదు.నిరుద్యోగ సమస్య దేశంలో ఓ అత్యంత దుర దృష్ట కరమైన పేదరిక విష వలయాన్ని సృష్టిస్తున్న వైనం నిస్సందేహంగా ఆందోళన కలిగిస్తోంది.

మరోవైపు దేశంలో నాణ్య మైన ఉన్నత విద్యను అందించే విద్యా సంస్థలు కొరవడి ఉన్నత చదువుల పేరుతో విదేశాలకు వెళ్లే యువత సంఖ్య పెరుగు తోంది.మన యువశక్తిని ఇతర దేశాలు వాడుకుని అభివృద్ధి చెందుతున్నాయి.

**పరిష్కార మార్గాలు**

ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాలి.

1. నిరుద్యోగ నిర్మూలన పాలసీలు: కొత్త పరిశ్రమలు,ఎం ఎస్ ఎం ఈ లకు ప్రోత్సాహకాలు.
2. స్కిల్ డెవలప్మెంట్: విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,కమ్యూనికేషన్, టెక్నికల్ నైపుణ్యాల శిక్షణ.
3. బడ్జెట్ పెంపు: జీడీపీ లో విద్యకు ఎక్కువ వాటా కేటాయించాలి.
4. విద్యా సంస్కరణలు: చైనా విద్యా విధానం లాగా ప్రతి పనిని,జీవన విధానాన్ని చిన్నతనం నుండే అలవా టు చేయాలి.జపాన్ తరహా లో ప్రైమరీ నుండే నైతిక విలువలు బోధించాలి.

### నేతి బీర కాయలో నెయ్యి చందంగా యువత శక్తి !!

300 మిలియన్ల యువశక్తి ఉండి ప్రయోజనం ఏమిటి? ఆ యువజనుల మేధో సంపత్తిని,సామర్థ్యాన్ని వెలికి తీసి,వారిని ప్రతి భావంతులను చేసి,దేశాభి వృద్ధికి పాటుపడేలా చేసిన ప్పుడే "యువ శక్తికి సార్థ కత".చేకూరి వికసిత్ భారత్ కల నెరవేరుతుంది.లేకుంటే యువశక్తి నిరుద్యోగ రక్కసి కబంధ హస్తాలలో చిక్కి దేశ భవిష్యత్తునే ప్రమాదం లోకి నెట్టి వేస్తుంది.

**డాక్టర్ నీలం సంపత్**
**డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్స్ పాల్ మరియు సామాజిక కార్యకర్త**
**సెల్ 9866767471**

## నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థులపై దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ మహాధర్నా





**నిర్మల్ - భైంసా: జూన్ 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నీట్ పేపర్ లీకేజీ ఘటనతో పాటు విద్యార్థులపై జరుగుతున్న అమానుష దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.ఏఐసీసీ పిలుపు మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు,నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ సూచనల మేరకు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులపై జరుగుతున్న అమానుష దాడులను ఖండిస్తూ వారి హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మండల కార్యదర్శులు,మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు,సర్పంచ్లు, మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుందాం: మంత్రి కొండా సురేఖ





**హనుమకొండ, జూలై 23 (తెలంగాణ వాణి)**

మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ యువతకు పిలుపునిచ్చారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) హనుమకొండ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం "బ్రేక్ ఫ్రీ ఫ్రమ్ డ్రగ్స్ -- బిల్డ్ బ్రైట్ ఫ్యూచర్", "సే నో టు డ్రగ్స్" నినాదాలతో హనుమకొండ కలెక్టరేట్ నుంచి కాళోజీ జంక్షన్ వరకు నిర్వహించిన 2కే రన్‌కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, అదనపు కలెక్టర్ రవి, వరంగల్ డీసీపీ ధారా కవిత తదితరులు పాల్గొన్నారు.అనంతరం అధికారులు, విద్యార్థులు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి "సే నో టు డ్రగ్స్" ప్రతిజ్ఞ చేయించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ డీఎస్పీ రమేష్, డీటీఓ జనార్ధన్ రెడ్డి, ఎంవీఐ కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య, డీపీఆర్వో అయూబ్ అలీ, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, టీఎస్‌జేయూ నాయకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించారు.

## 'జలసిరి' ఫామ్ పాండ్ లు భూగర్భ జలాల పెంపుదలకు దోహదం చేస్తాయి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**




**నిర్మల్, జూలై 23 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం కుబీర్ మండలం దోడర్న గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా, ఫామ్ పాండ్ నిర్మాణ శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన రైతు దంపతులు గోరేకర్ సంతోష్, సాగరలకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో, ఫామ్ పాండ్ నిర్మాణానికి కలెక్టర్ గురువారం భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఫామ్ పాండ్ నిర్మాణానికి ముందుకు వచ్చిన రైతులను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి, అభినందించారు. వారి వ్యవసాయానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాల సంరక్షణకు ఫామ్ పాండ్ ల నిర్మాణాలు దోహదం చేస్తాయని వివరించారు. ప్రతి రైతు బాధ్యతగా తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఈ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ ఉన్నాయని, ఇటువంటి నీటి నిల్వ నిర్మాణాల వల్ల అత్యవసర పరిస్థితుల్లో పంటకు నీరు అందుతుందని తెలిపారు. భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. రైతులు పెద్ద ఎత్తున ఫామ్ పాండ్ ల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ జలసిరి కార్యక్రమానికి సంబంధించి గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు, రైతులు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ జాదవ్ సావిత్రి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మేధన్‌పూర్‌లో జీడీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నిర్మల్ - కుంటాల: జూన్ 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా కుంటాల మండలం మేధన్‌పూర్ గ్రామంలో జీడీఆర్ మెమోరియబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ హేమంత్ కళ్యాణ్ శిబిరానికి వచ్చిన ప్రజలకు రక్తపోటు,మధుమేహం తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్య సలహాలు అందించారు. అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరవేయడం జీడీఆర్ మెమోరియబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ,ఉపసర్పంచ్ కళ్యాణ్, రామారావు,మాజీ సర్పంచ్ చంద్రకాంత్,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, హాస్పిటల్ ఇన్‌చార్జి రఘువీర్ పాటిల్,ఆసుపత్రి సిబ్బంది గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్--సీపీఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన



**బోథ్, జూలై 23 (తెలంగాణా వాణి ప్రతినిది**

)టీపీసీసీ,డీసీసీ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదేశాల మేరకు బోథ్ మండల కన్వినర్ మేరుగు భోజన్న ఆధ్వర్యంలో బోథ్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ,మిత్రపక్షమైన సీపీఐ నాయకులు,విద్యార్థులతో కలిసి నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా శాంతియుత ఆందోళన నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై జరిగిన దాడిని కాంగ్రెస్, సీపీఐ నాయకులు మిత్రపక్షాల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ,టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్,ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,సీపీఐ జిల్లా అధ్యక్షుడు భారతల గోవర్ధన్,కాంగ్రెస్ నాయకులు మేరుగు నర్సింహాదాస్,మాజీ మార్కెట్ చేర్మెన్ బొడ్డు గంగారెడ్డి,సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్,అచ్యుత్ రెడ్డి,షేక్ అబూద్, షేక్ మొహమ్మద్, కౌసర్,రహిముద్దీన్,యూసుఫ్, షేక్ షాకీర్,బొజ్జ సాయన్న, వినయ్ రెడ్డి,అరుణ్ కుమార్, శమిందర్ రెడ్డి,సున్నపు శ్రీనివాస్, భీమా బుచ్చన్న,శంషుద్దీన్, సన్నీ రెడ్డి,జల్పత్ కాంగ్రెస్ నాయకులు, సీపీఐ నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల నిర్లక్ష్యమా..? అధికారుల అలసత్వమా..?

**మూసివేత దశకు చేరిన మల్లారం ప్రభుత్వ పాఠశాల..**





**మధిర, జూలై:23 (తెలంగాణ వాణి)**

:- మధిర మండలంలోని మల్లారం గ్రామ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల సంఖ్య తీవ్రంగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది.ఒకప్పుడు సుమారు 150 మంది విద్యార్థులతో కళకళలాడిన ఈ పాఠశాలలో ప్రస్తుతం కేవలం నలుగురు విద్యార్థులు మాత్రమే ఉండగా, ఇద్దరు ఉపాధ్యాయులు,ఒక స్వీపర్,ఒక వంటమనిషితో పాఠశాల కొనసాగుతోంది. గ్రామంలో సుమారు 1,600 మంది జనాభా, 1,100 మంది ఓటర్లు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నలుగురికే పరిమితమవడం పలు అనుమానాలకు తావిస్తోంది.గ్రామంలోని పిల్లలు అధిక సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని, విద్యార్థుల నమోదు కోసం తల్లిదండ్రులను చైతన్యపరిచే విషయంలో ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ,మల్లారం పాఠశాల పరిస్థితి మాత్రం రోజురోజుకూ దిగజారుతోందని గ్రామ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.వెంటనే అధికారులు స్పందించి పాఠశాలను పునరుద్ధరించి,విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మూసివేత దశకు చేరిన ఈ పాఠశాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు...

## ఎస్ఐఆర్ పై విస్తృత అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డి జులై 23 తెలంగాణ వాణి ప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి టౌన్ మరియు అన్నసాగర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పరిశీలించారు.ఈ సందర్భంగా బి ఎల్ ఓ లతో కలిసి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే బి ఎల్ ఓ లతో కలిసి బూత్‌లను పర్యటిస్తూ, ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌లను ప్రజలకు అందజేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా తొలగింపులు అవసరమైతే నిర్ణీత గడువులోగా సంబంధిత ఫారమ్‌లను నింపి సమర్పించాలని ప్రజలకు సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని ఎమ్మెల్యే మదన్ మోహన్ పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బి ఎల్ ఓ లు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.11.55 లక్షల విలువైన గంజాయితో ఐదుగురు అరెస్ట్



**ఖమ్మం/కల్లూరు, జూలై 23 (తెలంగాణ వాణి):**

ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణ శివారులో గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 23.100 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.11.55 లక్షలు ఉంటుందని కల్లూరు ఏసీపీ వసుంధరా యాదవ్ తెలిపారు.పోలీసుల తనిఖీల్లో ఒక ఆటోరిక్షా, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.5 వేల నగదు కూడా స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.విచారణలో ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి గంజాయి తెప్పించి పాల్వంచ, కొత్తగూడెం, హైదరాబాద్ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తేలిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కేసును ఛేదించిన సీఐ ముత్తులింగయ్య, ఎస్ఐ హరితతో పాటు పోలీసు సిబ్బందిని ఏసీపీ అభినందించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, నిల్వ, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీపీ తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**టేకులపల్లి, జూలై 23 (తెలంగాణ వాణి):**

తండ్రి మందలించాడనే మనస్తాపంతో విషపదార్థం సేవించిన ఓ యువకుడు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి మండలం బర్లగూడెం పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన గంధసిరి రణదీప్ (18) పదో తరగతి వరకు చదివి ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో ఏదైనా పని చేసుకోవాలని తండ్రి రమేష్ మందలించడంతో మనస్తాపానికి గురైన రణదీప్ ఈ నెల 21న విషపదార్థం (గడ్డిమందు) సేవించాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి మృతి చెందాడు.తండ్రి గంధసిరి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, బోడు ఎస్ఐ రాజమౌళి దర్యాప్తు చేస్తున్నారు.

# యువతపై కేంద్ర ప్రభుత్వ అణచివేతను ఖండిస్తున్నాం

## మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**వనపర్తి : జూలై 23, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటాం అని బి.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం నిరసనకు విద్యార్థి, యువతను సన్నద్ధం చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి.నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ నెల రోజులుగా ప్రజాస్వామ్య యుతంగా ఉద్యమిస్తున్న విద్యార్థి,యువతపై కేంద్ర ప్రభుత్వం అణిచివేతను, దాష్టీకాని, దౌర్జన్యంను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.డిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ అణిచివేతను నిరసిస్తూ రేపు హైదరాబాద్ లో బి.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుండి విద్యార్థి,యువత భారీగా తరలివెళ్లాలని నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో గురువారం జరిగిన విద్యార్థి,యువత విభాగం ముఖ్య నాయకుల సమావేశములో దిశా నిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా దేశవ్యాప్తంగా 7కోట్ల 50లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని దీనికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యమించడం హక్కు అని అటువంటి హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అణిచివేతను ప్రజ్వామ్యవాదులందరూ ఖండించాలని నిరంజన్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,చెన్నారం. రమేష్, మహమూద్, బండారు.కృష్ణ, చంద్రశేఖర్, డాక్టర్.డ్యానియల్, భాగ్యరాజ్, సయ్యద్.జమీల్,బాబు నాయక్ అస్లాం, ఇమ్రాన్,జిల్లా విద్యార్థి కో ఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ ,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి, మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, యూసుఫ్, మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము, మునికుమార్, క్రాంతి,లక్మన్ గౌడ్,శివప్రసాద్ గౌడ్, శిరీవాటి.శంకర్,కుమార్, అలీమ్, తదితరులు ఉన్నారు.

## నీట్ లీకేజ్ ఘటనపై కాంగ్రెస్ నిరసన

### విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్



**హసన్‌పర్తి, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ ఘటనను నిరసిస్తూ హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేణ కుంట్ల అశోక్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయం చేయాలని, ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్ దేశ విద్యా వ్యవస్థకు మచ్చ తెచ్చిందని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన పోలీసు లాఠీఛార్జ్‌ను ఖండిస్తూ, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడం తగదని, యువత స్వరాన్ని లాఠీలతో అడ్డుకోలేరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్, 66వ డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్, మాజీ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, వెంకటస్వామి, నరసింహ, రాములు, వీసం సురేందర్ రెడ్డి, రామంచ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లపై సీపీ శ్వేత ప్రత్యేక దృష్టి

### ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు




**హనుమకొండ, జూలై 23 (తెలంగాణ వాణి టౌన్):**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్‌స్పాట్లపై పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం పోలీసు అధికారులు, జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), రవాణా శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి జాతీయ రహదారి--163లో హనుమకొండ--హైదరాబాద్ మార్గంలోని 10కిపైగా ప్రమాదకర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరుగుతున్న కారణాలను అధికారులతో కలిసి సమీక్షించిన సీపీ, నివారణ చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. గ్రామాలకు వెళ్లే అనుసంధాన రహదారులు, డివైడర్ ఓపెనింగ్‌ల వద్ద రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, దిశానిర్దేశక సూచికలు, రిఫ్లెక్టివ్ సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ాతీయ రహదారి వెంట ఉన్న మద్యం దుకాణాల వద్ద వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. పర్యటన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో మాట్లాడిన సీపీ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరుణాపురం వద్ద పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరగా, అవసరమైన ప్రాంతాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారి అధికారులకు సూచించారు. అనంతరం జాతీయ రహదారి--163పై ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను పరిశీలించారు. అందులోని వైద్య సౌకర్యాలను పరిశీలించి, అత్యవసర పరిస్థితుల్లో మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, జాతీయ రహదారుల సంస్థ, రవాణా శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహమ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామంలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ పూర్తి

### బీఎల్‌ఏ దేవన్న యాదవ్, బీఎల్‌ఓలను అభినందించిన అధికారులు



**వనపర్తి, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి జిల్లా మూసాపేట్ మండలం మహమ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. 32వ బూత్‌లో మొత్తం 708 మంది ఓటర్లు ఉండగా, మరణించిన లేదా డబుల్ నమోదైన 38 మంది పేర్లను తొలగించడంతో ప్రస్తుతం 670 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే 33వ బూత్‌లో మొత్తం 647 మంది ఓటర్లలో 40 మంది డెత్, డబుల్ నమోదులను తొలగించడంతో 607 మంది ఓటర్లు మిగిలారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులైన ఆర్ఐ రవిశంకర్, జూనియర్ అసిస్టెంట్ అంజన మాట్లాడుతూ, ఎస్‌ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన 32వ బూత్ బీఎల్‌ఓ పద్మ, బీఎల్‌ఏ ఎం. దేవన్న యాదవ్‌ను అభినందించారు. అలాగే 33వ బూత్ బీఎల్‌ఓ అరుణను లావణ్య, సీమంతమ్మలు అభినందించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయడంలో అధికారులు, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏల సమన్వయం ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు.

## మహిళలకు అవగాహన కార్యక్రమం



**కోరుట్ల రూరల్, జూలై 23 (తెలంగాణ వాణి):**
మోహన్‌రావుపేట గ్రామంలో సర్పంచ్ సరికెల్ల లతిక--నరేష్ ఆధ్వర్యంలో మహిళా సభ నిర్వహించారు. మహిళల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో భూగర్భ జలాల సంరక్షణకు ఊటగుంతలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వీవోలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ-చార్జ్, రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా



**చౌటుప్పల్, జూలై 23 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
ఢిల్లీలో నీట్ అంశంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ చౌటుప్పల్ మండల, మున్సిపల్ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం వలిగొండ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ నిరసనలో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రాల లీకేతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం, వారికి మద్దతు తెలిపిన రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్, మండల, బ్లాక్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ రీ-సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్

**మెదక్, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మెదక్ మండలం కోమటూరు గ్రామంలో గురువారం నిర్వహించిన భూభారతి భూముల రీ-సర్వే గ్రామసభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఏళ్లుగా మోకాపై సాగు చేస్తున్న నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రమంగా పట్టాలు పొందిన వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్రామంలోని భూముల హద్దులు నిర్ధారించి, రికార్డులను పరిశీలించి భూ వివాదాలను పరిష్కరిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, ఆర్డీవో రమాదేవి, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు నోటీసులు లేకుండా రోడ్డు విస్తరణ పనులు: బీఆర్ఎస్ అభ్యంతరం




**హుస్నాబాద్, జూలై 23 (తెలంగాణ వాణి ఆర్సీ):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శివారులోని సెయింట్ జోసెఫ్ పాఠశాల సమీపంలో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండానే ప్రహరీ గోడలను కూల్చివేయడం సరైంది కాదని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తపల్లి--హుస్నాబాద్ రహదారిని 33 అడుగుల వరకు విస్తరిస్తామని చెప్పి, ప్రస్తుతం 40 అడుగుల మేర విస్తరణ చేపట్టడం ఎందుకని ప్రశ్నించారు. భూములు కోల్పోతున్న యజమానులకు ముందస్తు నోటీసులు ఇచ్చి, వారితో చర్చించిన తర్వాతే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు ఐలేని శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్, వికాస్ యాదవ్ ,చాడ శ్రీధర్ రెడ్డి, కోవి నాగేశ్వర్ రావు, విజయ్ కుమార్, గంధం సుధాకర్ రెడ్డి, సూరంపల్లి ధనుంజయ్, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస్, చింతల విమల ,లక్ష్మి, కొండూరు శ్రీకాంత్ కొయ్యడ బంటి ప్రతాపు, చంద్రయ్య, కొత్తపల్లి అంజయ్య, గడ్డం సంపత్ కవ్వ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## గ్రామ గ్రామానికి చిన్న జీయర్ స్వామి సేవలను చేరవేస్తాం



**పెద్దపల్లి,జులై,23(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ఈనెల 29వ తారీకు నుండి ప్రారంభమయ్యే శ్రీరామ హృదయ కలశయాత్రకి సంబంధించిన అంశాలను తెలియజేసే కార్యక్రమం చేపట్టారు.వికాస తరంగణి చీఫ్ కోఆర్డినేటర్ శ్రీపతిరావు మాట్లాడుతూ ఈనెల 29వ నుండి ప్రారంభమయ్యే శ్రీరామ హృదయ కలశయాత్ర ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి చేరవేసి శ్రీరాముడి కృపాకటాక్షాలతో పాటు చిన్న జీయర్ స్వామి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వివరిస్తూ వారి సేవలను ప్రజలకు చేరవేయాలని మహోన్నతమైన లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు

డిసిసి అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ శ్రీరామ హృదయ కలశ యాత్ర ను విజయవంతం చేసి చిన్న జీయర్ స్వామి వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను మనం తెలుసుకొని మనకు కావలసిన విషయాలను కూడా వికాస తరంగిణి వారికి తెలియజేస్తే తప్పకుండా వాళ్ళు స్పందించి మనకు సహకరిస్తారని వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఇంటికి వెలుగు ఇల్లాలు అంటాం అటువంటి ఇల్లాలు బాగుండాలని ఈ మధ్యకాలంలో అనేకమంది మహిళలు సర్వేకల్ క్యాన్సర్ బారిన పడుతున్న నేపథ్యంలో అటువంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించే విధంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఉచిత పరీక్ష కేంద్రాలు నిర్వహించి ఎంతోమంది మహిళలను కాపాడిన ఘనత వికాస తరంగిణిది అని అదే విధంగా చిన్న జీయర్ స్వామివారి 70వ జన్మదిన పురస్కరించుకొని నిర్వహిస్తున్న శ్రీరామ హృదయ కలశ యాత్రను విజయవంతం చేసి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని మన ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగణి రామగుండం నియోజకవర్గ చీఫ్ కోఆర్డినేటర్ చెప్పాలా శ్రీపతిరావు,డిసిసి అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, మహిళా వికాస తరంగిణి కోఆర్డినేటర్ దీపిక, తిరుపతిరావు, టిటిఎస్ అంతర్గాం, ఆంబోతు రవి నాయక్, సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు విలేజ్ అంతర్గాం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు తదితరులు పాల్గొన్నారు

## నారగుట్టలో మైనింగ్, క్రషర్ ప్రతిపాదనను రద్దు చేయాలి

### 28న ప్రజాభిప్రాయ సేకరణలో ఐక్యత చాటాలని సీపీఎం పిలుపు



**భువనగిరి, జూలై 23 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
భువనగిరి మండలంలోని నారగుట్టపై మైనింగ్, స్టోన్ క్రషర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. జనావాసాల మధ్య క్రషర్ ఏర్పాటు వల్ల ప్రజారోగ్యం, పర్యావరణం, వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. గురువారం సుందరయ్య భవన్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గౌస్‌నగర్, తుక్కాపూర్, ఎర్రంబల్లి, నమాత్‌పల్లి గ్రామాల మధ్య ఉన్న నారగుట్టలో సర్వే నంబర్లు 119, 139 పరిధిలో 50 ఎకరాల్లో మైనింగ్‌కు ఇచ్చిన ప్రతిపాదనలను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ నెల 28న జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు, కార్మికులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని క్రషర్ ప్రతిపాదనను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిపాదనను ఉపసంహరించుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పర్యావరణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, వివిధ గ్రామాల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి జన్మదిన వేడుకలు



**సంస్థాన్ నారాయణపూర్, జులై 23 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
సంస్థాన్ నారాయణపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి జన్మదిన వేడుకలు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానం చేసిన వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సర్పంచ్ అభిమానులు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, వార్డు సభ్యులు సూర పెల్లి వెంకటేష్, బల్గురి శివ, కట్ల వనజ భాస్కరాచారి, మహమ్మద్ అలీమా యూసుఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, కారోబార్ పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, మారగోని శంకర్ గౌడ్, పల్లె ఆనంద్ గౌడ్, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రేవనపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్,వడ్డేపల్లి శివప్రసాద్, ఈసం శివకుమార్, మందుగుల దానయ్య, వడ్డేపల్లి శివప్రసాద్, బానోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్ చౌకధరల దుకాణంలో నిర్లక్ష్యం

### కీ నమోదు నిలిచిపోవడంతో కార్డుదారుల ఆందోళన




**హైదరాబాద్/శేరిలింగంపల్లి, జూలై 23 (తెలంగాణ వాణి విలేకరి):**
శేరిలింగంపల్లి మండలం హాఫీజ్‌పేట్ చౌకధరల దుకాణం నెం. 1581409లో గత మూడు నుంచి నాలుగు రోజులుగా రేషన్ కార్డుదారుల కీ నమోదు (వ-ఖ్జ) ప్రక్రియ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూలై 31 గడువు సమీపిస్తున్నప్పటికీ రేషన్ డీలర్ దుకాణాన్ని మూసి వేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, రోజువారీ కూలీలు పలుమార్లు దుకాణానికి వచ్చి నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది. రేషన్ డీలర్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, కీ నమోదు ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించి ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని స్థానికులు పౌర సరఫరాల శాఖ అధికారులను కోరారు.

## ఢిల్లీలో విద్యార్థులపై దాడి ప్రజాస్వామ్య విరుద్ధం: పెంట రమేష్

**రాజాపేట, జూలై 23 (తెలంగాణ వాణి విలేకరి):**



ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ అంశంపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల దాడి ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని తెలంగాణ ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ విమర్శించారు. గురువారం రాజాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం తగదని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## స్వీయ సంరక్షణ దినోత్సవం పై 108 ఈఎంఆర్ఐ అవగాహన

**హుస్నాబాద్, జూలై 23(తెలంగాణ వాణి ఆర్ సి)**




అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్‌లో 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ స్వీయ సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన నిర్వహించారు. ఆరోగ్యకర జీవనశైలినిఅలవర్చుకోవడం ద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వాహణ అధికారి బి. సుధాకర్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సంపత్ తెలిపారు. 2026 జనవరి నుంచి జూన్ వరకు రాష్ట్రంలో 17,940 ఛాతీ నొప్పి అత్యవసర కేసులు, 5,025 స్ట్రోక్ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ముఖ్యంగా 30--40 ఏళ్ల వయస్సు వారిలో గుండె సంబంధిత వ్యాధులుపెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రక్తపోటు, రక్తంలో చక్కెర, లిపిడ్ ప్రొఫైల్ వంటి ఆరోగ్య పరీక్షలు క్రమంతప్పకుండాచేయించుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ కనీసం 30 నిమిషాలు నడవడం, పొగాకు, మద్యపానానికి దూరంగా ఉండడం, యోగా, ధ్యానం చేయడం అలవర్చుకోవాలని సూచించారు. అలాగే తగినంత నిద్ర, క్రమం తప్పని వ్యాయామం, డిజిటల్ డిటాక్స్, కుటుంబ సభ్యులతో సమయం గడపడం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేయడం కూడా ఉత్తమ స్వీయ సంరక్షణ చర్యేనని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి ఆరోగ్యకర జీవనశైలిని పాటించాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర చేనేత చైతన్య సభ పోస్టర్ ఆవిష్కరణ.

### రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్.



**హుస్నాబాద్ జూలై 23 (తెలంగాణ వాణి ఆర్ సి)**

తెలంగాణ రాష్ట్ర చేనేత చైతన్య సభ పోస్టర్‌ను హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణం లో రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్, కోశాధికారి రఘు, రాష్ట్ర, జిల్లా నాయకులు సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ కరీంనగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో ఆగస్టు 5న తెలంగాణ రాష్ట్ర చేనేత చైతన్య సభను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో గెలుపొందిన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సభలో ఘనంగా సన్మానించనున్నట్లు వెల్లడించారు. సభలో రాష్ట్రంలోని చేనేత కార్మికుల ప్రస్తుత పరిస్థితులు, సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై ప్రముఖులు ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలి సామాజిక వర్గం, చేనేత కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర, వివిధ జిల్లాల బాధ్యులు గాజుల భగవాన్ నేత, చింతకింది శ్రీనివాస్, ఎలిగేటి శ్రీనివాస్, విజయలక్ష్మి, ఉమారాణి, కుమారస్వామి, శారద, ప్రభాకర్, కోటేశ్వర్, నాగభూషణం, లక్ష్మీపతి, రజిని, అరుణ్ తేజ్, లక్ష్మీనారాయణ, రమేష్, కనకయ్య తదితర రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ నోటీసుల కలకలం.. గుండెపోటుతో నిరుపేద మహిళ మృతి!

### - సుందరగిరిలో విషాదం.. నివాసం పోతుందనే ఆందోళనతోనే ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసాయన్న కుటుంబ సభ్యులు



**చిగురుమామిడి జులై 23 ( తెలంగాణ వాణి విలేఖరి )**

:రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతామనే దిగులు ఓ నిరుపేద మహిళ ప్రాణాలను బలితీసుకుంది. దశాబ్దాలుగా ఉంటున్న నీడ దూరమవుతుందనే ఆందోళనతో గుండెపోటుకు గురై కన్నుమూసిన సంఘటన కరీంనగర్ జిల్లా ,చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి క్రాస్ రోడ్డు నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మొదటి విడతగా హుస్నాబాద్ నుంచి సుందరగిరి గ్రామం వరకు పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా అధికారులు రోడ్డు మధ్యభాగం నుంచి ఇరువైపులా 40 ఫీట్ల చొప్పున మార్కింగ్ చేశారు. ఇళ్ల తొలగింపునకు సంబంధించి పంచాయతీ అధికారులు స్థానికులకు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన బుర్ర మధురవ్వ భర్త రాజయ్య (55) అనే నిరుపేద మహిళకు చెందిన ఇల్లు కూడా రోడ్డు విస్తరణ పరిధిలోకి వచ్చింది. కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆమె. నోటీసులు అందుకున్న నాటి నుంచి తీవ్ర ఆందోళనకు గురవుతోంది. గురువారం రేకొండ కూరగాయల మార్కెట్ లో కూరగాయలు విక్రయించి మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో సుందర గిరి ఇంటికి చేరుకున్న మధురవ్వ.. తీవ్రమైన గుండెనొప్పితో మంచంపై వాలి పోయింది. కుటుంబ సభ్యులు గమనించేలోపే గుండెపోటుతో తుదిశ్వాస విడిచింది. ఉపాధి లేక, ఉన్న ఒక్క ఇల్లు కూడా చేయి దాటిపోతుందనే మానసిక వేదనతోనే ఆమె మృతిచెందిందని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి..**

తన ఇల్లును కోల్పోతామనే భయంతో ప్రాణాలు కోల్పోయిన మధురవ్వ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిహారం అందించాలని, బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు .

# రాజేందర్ రెడ్డి మృతి కేసు : కరీంనగర్‌లో ఉద్రిక్తత

- మృతదేహంతో ఆందోళన.. గుండ్లపల్లి స్టేజ్ వద్ద రాస్తారోకో
- నిందితుడి ఇంటి ముట్టడి యత్నం.. లాఠీచార్జ్
- అరెస్టులు చేయకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేస్తామని కుటుంబ సభ్యుల హెచ్చరిక

**తిమ్మాపూర్, జూలై 23 (తెలంగాణ వాణి):**





గన్నేరువరం మండలం గుండ్లపల్లి మాజీ సర్పంచ్ బేతల్లి సమత భర్త రాజేందర్ రెడ్డి మృతి కేసు గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ఆందోళన చేపట్టారు. ఈ కేసులో వంగల మురళీధర్ రెడ్డి, ఎండీ సాదిక్, వంగల రవీందర్ రెడ్డి, పైడిమల్ల మల్లేశం, బిగుళ్ల శ్రవణ్‌లపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 108, 3(5) కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే కేసు నమోదు మాత్రమే కాకుండా నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని బాధిత కుటుంబం డిమాండ్ చేసింది. పోలీసుల హామీతో ఆసుపత్రి వద్ద ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గుండ్లపల్లికి తరలిస్తుండగా, గుండ్లపల్లి స్టేజ్ వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు చర్చించి ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించారు. అనంతరం ప్రధాన నిందితుడు మురళీధర్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు బంధువులు యత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఏసీపీ ఆధ్వర్యంలో పోలీసులు లాఠీచార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకుంటామని మృతుడి భార్య బేతల్లి సమత హెచ్చరించారు. పరిస్థితి దృష్ట్యా గ్రామంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా, రాజేందర్ రెడ్డి మృతదేహాన్ని భద్రత మధ్య ఆయన స్వగ్రామానికి తరలించారు. బాధిత కుటుంబానికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులపై అలుగునూరులో భగ్గుమన్న నిరసనలు

- నీట్ పరీక్ష వైఫల్యాలపై కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపాటు
- కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్

**తిమ్మాపూర్, జూలై 23, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**




ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ మండల కేంద్రమైన అలుగునూరులో గురువారం కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నీట్ పరీక్ష నిర్వహణ వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన సంబంధిత శాఖా మంత్రిని తక్షణమే కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నేతలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ అప్రజాస్వామిక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. "బీజేపీ హటావో - దేశ్ కో బచావో" అంటూ అంబేద్కర్ చౌరస్తా మార్మోగేలా నిరసన తెలిపారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా "డౌన్... డౌన్..." అంటూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, జిల్లా కరీంనగర్ జిల్లా పరిధిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు , శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,గోపు మల్లారెడ్డి, రమేష్ ,కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, చిన్న అశోక్ రెడ్డి, తుర్తి అరవింద్, సముద్రాల లక్ష్మణ్ కుమార్,బుధారపు శ్రీనివాస్, చెన్నబోయిన రవి , కొత్త తిరుపతి రెడ్డి, అట్ల అనిల్ కుమార్,పాలు రాము, రమేష్, కే.ఎల్లారెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, ఎలుక రాజు,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత శాఖాహార, మాంసాహార మార్కెట్ భవనాన్ని పూర్తి చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ నాయకుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి.**

**హుస్నాబాద్ జూలై 23 (తెలంగాణ వాణి ఆర్ సి)**



హుస్నాబాద్ పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన సమీకృత శాఖాహార, మాంసాహార మార్కెట్ భవనాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులుపరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రూ. 2.70 కోట్ల వ్యయంతో 2022 ఫిబ్రవరిలో మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ శంకుస్థాపన చేసిన ఈ భవనం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా నిలిచిపోయిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితోవ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పనులను రాజకీయాలకు అతీతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా చేపల మార్కెట్ నిర్వహిస్తున్న వ్యాపారుల కు మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, పెండింగ్‌లో ఉన్న మార్కెట్ భవనాన్ని పూర్తి చేస్తే వారికి ఎంతో ప్రయోజనంచేకూరుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి సమీకృత మార్కెట్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిత్తారి శ్రీనివాస్, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, అయిలేని గాల్ రెడ్డి, భూక్యా రాజు నాయక్, మార్క శ్రీనివాస్ గౌడ్, కనుక రాజు, సుకూర్, మాటూరి రాజశేఖర్ గౌడ్, చేపల వ్యాపారులు ముద్రవేణి సుగుణ, చొప్పరి వెంకటయ్య, హరిత, పెసరి నిరోషా పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్వో

**నాగిరెడ్డిపేట మండలం జులై 23:( తెలంగాణ వాణి ప్రతినిధి )**



నాగిరెడ్డిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గురువారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ సందర్శించారు . ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ నర్సింగ్ పి ఓ ఎన్ సి డి డాక్టర్ వెంకట్ స్వామితో కలిసి సందర్శించారు . ఫార్మసీ ల్యాబ్ కాదురా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు . అన్ని జాతీయ కార్యక్రమాలు పనిచేయుపై వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## జలసిరి కింద పంట కుంటలపై రైతులకు అవగాహన కల్పించాలి: ఎంపీడీవో



**కోరుట్ల రూరల్, జూలై 23 (తెలంగాణ వాణి):**

ఎల్‌నినో ప్రభావంతో సంభవించే కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు, భూగర్భ జలాల పెంపు కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ సూచించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో 7ఐ10 అడుగుల పంట కుంటలు (ఫార్మ్ పాండ్లు) నిర్మించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. వర్షపు నీటి నిల్వ, సాగునీటి లభ్యత పెంపే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను అన్ని శాఖలు సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి నాగమణి, ఇన్‌చార్జ్ ఏపీవో దారా సింగ్, ఏపీఎం సమత, వీఓఏలు, సీసీలు, వ్యవసాయ శాఖ ఏఈఓలు పాల్గొన్నారు.



## బొమ్మ రెడ్డి పల్లి లో ఘనంగా పోచమ్మ బోనాలు

**ధర్మారం, జులై 23(తెలంగాణ వాణి )**



ధర్మారం మండలం బొమ్మరెడ్డి పల్లి గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఆషాఢ మాసంతోపాటు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఉత్సవాలను సర్పంచ్దార రాజకుమార్, పాలక మండలి సభ్యులతో పాటు వివిధ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలందరూ బోనమెత్తారు. కులాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవాన్ని పంబాల పూజారి గౌరీ ప్రభాకర్ సమక్షంలో నిర్వహించారు. దాదాపు ప్రతి ఇంటి నుండి ఒక బోనం గ్రామ వీధుల గుండా వెళ్లి స్థానిక పోచమ్మ గుడి వద్ద ఉంచారు. పంబాల పూజారులు గావు పిల్లను పట్టివేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

## చల్లూరులో డాగ్ స్క్వాడ్‌తో మాదకద్రవ్యాల తనిఖీలు

### పాఠశాల పరిసర ప్రాంతాల్లో పాన్ షాపులు, ఇతర దుకాణాల పరిశీలన



**వీణవంక, జులై 23(తెలంగాణ వాణి ప్రతినిధి)**

వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు పాఠశాల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థల్లో మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల నిల్వ లేదా విక్రయం జరుగుతోందా అనే అంశంపై విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, విద్యార్థులను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పాఠశాలల సమీపంలోని దుకాణాల యజమానులు గుట్కా, పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాలు లేదా ఇతర నిషేధిత వస్తువులను విక్రయించరాదని హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఇటువంటి తనిఖీలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## రాజపేటలో బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరసన



**రాజపేట జులై: 23(తెలంగాణ వాణి విలేఖరి)**

రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద నీట్ ఎగ్జాం లీకేజీ పై విద్యార్థులు నిరసన తెలుపుతున్న బిజెపి ప్రధానమంత్రి మోడీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పట్టించుకోకుండా నిన్ను కాదు ద్విచక్షణారహితంగా గుర్తించడం, పార్లమెంటు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ఇంటి ముందు నిరసన తెలుపుతుంటే పోలీసులకు అడ్డుకొని రాహుల్ గాంధీ రక్తం వచ్చేలా విచక్షణ ఈడ్చుకుంటూ నేలపై గుంజడం లాంటి కార్యక్రమాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా నైతిక బాధ్యత బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలంటూ నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్లు గ్రామ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి -కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ధర్మారం, జూలై 23 (తెలంగాణ వాణి )**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ను సంబంధిత శాఖ అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష ఆదేశించారు. గురువారం పైడి చింతలపల్లి గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. భూముల రీ సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించి సర్వే చేస్తున్న తీరును సర్వే సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయా శ్రీహర్ష మాట్లాడుతూ.. భూములన్నింటినీ నిబంధనల ప్రకారం సర్వే చేసి పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ సభల ద్వారా రైతులకు రీ సర్వే ప్రయోజనాల గురించి వివరించి ప్రజల పూర్తి సహకారంతో ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి ఉదయ్ కుమార్, ఆర్ఐ2 నవీన్ రావు, స్థానిక సర్పంచ్ సున్నం రాజయ్య, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే లాఠీచార్జీనా?.. ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలి: కాంగ్రెస్






**చందంపేట, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ గురువారం చందంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జరుపుల బాధ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరుపుల బాధ్య నాయక్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువత, కాంగ్రెస్ నాయకులపై పోలీసుల బలప్రయోగం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయడం సరికాదని, విద్యార్థుల గొంతును వినాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి, విద్యార్థులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని తలపించే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆరోపించారు.

## సర్ ప్రక్రియపై పీఏపల్లి, గుడిపల్లి మండలాల్లో ఎమ్మెల్యే బాలు నాయక్ విస్తృత పర్యటన





**పీఏపల్లి, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేయాలనే లక్ష్యంతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం పీఏపల్లి, గుడిపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎర్రగుంట తండా, మూనావత్ తండా, అంగడిపేట, గుడిపల్లి గ్రామాల్లో బీఎల్ఏలు, బీఎల్‌వోలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి అవసరమైన పత్రాలు సకాలంలో సమర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి బూత్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను 100 శాతం త్వరగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరి హక్కును పరిరక్షించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, బీఎల్‌వోలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతిఓటు అమూల్యమైనది

ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతిఓటు ప్రాణాధారమని, ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతిపౌరుడి బాధ్యత అని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఆగస్టు 3వ తేదీలోపు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్ చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఆ భాగస్వామ్యానికి తొలిమెట్టు ఓటు హక్కేనని స్పష్టం చేశారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **మాజీ మంత్రి జీవన్ రెడ్డి**
- **అపాయింటెడ్ డే వెంటనే ప్రకటించాలి**

**జగిత్యాల:జులై 23(తెలంగాణ వాణి ప్రతినిధి)**

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గురువారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. దశాబ్దాల పాటు సంస్థ అభివృద్ధికి సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పొందాల్సిన పీఆర్సీ, డీఏ, పెన్షన్ తదితర ప్రయోజనాలు అందకపోవడం విచారకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే



బిల్లుకు శాసనసభ, శాసన మండలి ఆమోదం లభించడంతో పాటు గవర్నర్ కూడా ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. అయితే ఎన్నికల కారణంగా అపాయింటెడ్ డే ప్రకటించలేకపోయారని చెప్పారు. ఆ రోజు ప్రకటించి ఉంటే ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, పెన్షన్, ఇతర సేవా ప్రయోజనాలు లభించేవని అన్నారు. ఇటీవల ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేపట్టగా త్వరలో అపాయింటెడ్ డే ప్రకటిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి సమ్మెను విరమింపజేసిందని, ఇప్పుడు మాత్రం యూనియన్ ఎన్నికల తర్వాతే అపాయింటెడ్ డే ప్రకటిస్తామని చెప్పడం సరైన విధానం కాదని విమర్శించారు. విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది వృద్ధులేనని, వారికి తగిన పెన్షన్, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే అపాయింటెడ్ డే ప్రకటించి ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆగస్టు 4న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, తాను కూడా పాల్గొనేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

## కళాశాల వసతి గృహాల ప్రారంభోత్సవం

**విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాల కల్పన లక్ష్యం.**

**పెద్దపల్లి, జూలై 23: (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహాన్ని పాత భవనం నుంచి రంగంపల్లి కోర్టు సమీపంలోని ప్రైవేట్ భవనానికి తరలించి ప్రారంభించారు. అలాగే ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులు, విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యలో ప్రతిభ కనబరచాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, మంథని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వెంకటస్వామి, వసతి గృహ సంక్షేమ అధికారులు సంతోష్, శైలజ తదితరులు పాల్గొని నూతన వసతి గృహాలను ప్రారంభించారు. విద్యార్థులకు అందుబాటులో ఉండే మెరుగైన వసతి, భద్రత, విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణం కల్పించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ప్రారంభం



**డిండి, జూలై 23 (తెలంగాణ వాణి):**

చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఆధునిక బోధనా పద్ధతులను అలవర్చుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాధికారి పగిటిపాటి నరసింహ, స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి ముడి శ్రీనయ్యలతో పాటు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తున్న ఆవుల మధు, కమురుద్దీన్, రవి, అమరేందర్ మరియు వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విశేషంగా పాల్గొన్నారు

## విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

### జగిత్యాల జిల్లా ఎస్పీ

**జగిత్యాల:జులై 23(తెలంగాణ వాణి ప్రతినిధి)**

వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల జిల్లా పెగడపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను పరిశీలించారు. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి, విచారణలో ఉన్న కేసులపై అధికారులతో చర్చించారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు, నేరాల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై చేపడుతున్న చర్యలను సమీక్షించారు. కేసుల దర్యాప్తులో వేగం, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత వైఖరి పాటించాలని అధికారులకు ఆదేశించారు. రిసెప్షన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు నమోదు చేసిన పిటిషన్ మేనేజ్‌మెంట్ వివరాలను పరిశీలించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదుకు తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్‌మెంట్ ద్వారా రసీదు జారీ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ పరిశుభ్రత పాటించడంతో పాటు ఫైళ్లను క్రమబద్ధంగా భద్రప



రచాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. పోలీస్ శాఖలో అమలవుతున్న నూతన సాంకేతికతపై అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని, సిబ్బందికి ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్పీ మొక్కలు నాటి, పచ్చదనం, పరిశుభ్రత కోసం ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మల్యాల సీఐ రాజ్‌కుమార్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాజీనగర్ 7వ రోడ్డులో జిపి నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**ధర్మారం, జులై 23(తెలంగాణ వాణి )**

ధర్మారం గ్రామ పంచాయతీ శివాజీనగర్ 7వ రోడ్డులో 6, 7 వ వార్డు ప్రజల సౌకరార్థం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం ప్రారంభించారు. కాలనీ వాసుల సమస్యను సర్పంచ్ ధ్యాగేటి రాజేశ్వరి నేతృత్వంలో పాలకవర్గ సమావేశంలో చర్చించగా గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ ద్వారా సమస్య పరిష్కారం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు సభ్యులు బొమ్మగాని సతీష్ గౌడ్, 7వ వార్డు సభ్యులు సాద మౌనిక వెంకటేష్, 5వ వార్డు సభ్యులు గాజుల రాజు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధ్యాగేటి ఉదయ్ యాదవ్, పెరుమాండ్ల ప్రసాద్ గౌడ్, తోడేటి కరుణాకర్, పెరుమాండ్ల మహేష్ గౌడ్, ఆగుల్ల సతీష్, హోలీయా దాసరి సంఘం నాయకులు నిమ్మల నాయకులు, నర్సింహులు, రాజనర్సు, నరేష్, ముద్దంగుల అంజి, బీరెల్లి హేమాద్రి, మేడి రవి తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలి

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల: జులై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయ కోణంలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ దూరదృష్టితో కరువు కాలంలో రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించారని పేర్కొన్నారు. కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేయించడం ప్రభుత్వ కనీస బాధ్యతేనని, మరమ్మతుల అనంతరం మేడిగడ్డను వినియోగించుకోవాలని ఎన్‌డీఎస్ఏ కూడా సూచించిందని తెలిపారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద 93.5 మీటర్ల నీటి మట్టం ఉన్నా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు, నీటిపారుదల శాఖ ఇంజినీర్లు సూచించారని చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా కన్నెపల్లి పంప్ హౌస్‌ను సందర్శించి ప్రభుత్వానికి సూచనలు చేశారని, వాటిని ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కన్నెపల్లి దిగువన కాఫర్ డ్యామ్ నిర్మించి నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని, దీనిపై వేదిర



శ్రీరామ్‌తో పాటు ఎన్‌డీఎస్ఏ సభ్యుడు రాకేష్ తోతేజ కూడా ప్రత్యేక పరిస్థితుల్లో నీటిని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారని జీవన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, వరద కాల్వలు ఎండిపోయి క్రికెట్ మైదానాలను తలపిస్తున్నాయని విమర్శించారు. రైతులకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వెళ్లిన వారిని పోలీసులు అడ్డుకోవడం సరైంది కాదన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తిపోయాలని, అవసరమైతే క్రాప్ హాలిడే ప్రకటించి ఎకరానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణులు ఆరు నెలల ముందే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇంకా ఈ సమావేశంలో దుర్గయ్య, జున్ను రాజేందర్, శీలం ప్రవీణ్, గాజుల రాజేందర్, ఒల్లెం మల్లేశం, శీలం సురేందర్, పుప్పాల అశోక్, రాధాకిషన్, నక్క జీవన్, మల్లారెడ్డి, కచ్చు హరీశ్, సుధాకర్, గంగారాం, మహిపాల్, ప్రదీప్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా చిరంజీవి



**నారాయణఖేడ్, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

నారాయణఖేడ్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నూతన జిల్లా కన్వీనింగ్ కమిటీని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోజి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బి. రాములు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా కన్వీనర్‌గా చిరంజీవిని ఎన్నుకున్నారు.

కమిటీ సభ్యులుగా లక్ష్మణ్, మోష, బోరంచ గణేష్, షోయల్ రాజేష్, శోభలను నియమించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టడంతో పాటు పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పచ్చదనం పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో గంగాధర్

**నాగిరెడ్డిపేట మండలం జులై 23:( తెలంగాణ వాణి ప్రతినిధి)**

నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో పచ్చదనం పరిరక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా వివిధ రకాల మొక్కలను నాటారు . నాటిన మొక్కలను సంరక్షించే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఎంపీడీవో గంగాధర్ సూచించారు . వి బి జి ఆర్ ఏ ఎం జి కార్యక్రమంలో భాగంగా ఫారం పౌండ్స్ కు భూమి పూజ చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్



లక్ష్మీనారాయణ , ఏపీవో సక్కుబాయి , ఉప సర్పంచ్ జయరాజు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ వార్డు సభ్యులు సాయిబాబా , లాలు , గ్రామ పెద్దలు నారాయణ, గోపాల్ ,కూలీలు, తదితరులు పాల్గొన్నారు .

## ఓటర్ సర్వేను ఖచ్చితత్వంతో, వేగవంతంగా పూర్తి చేయాలి - అంజయ్య



**రాయికోడ్ :జులై 23(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో గురువారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల బిఎల్ఏ లు మరియు సూపర్వైజర్లతో ఓటర్ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ సర్వేను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా,ఖచ్చితత్వంతో మరియు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల్లో మార్పులు, తొలగింపుల ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి బిఎల్ఏ మరియు సూపర్వైజర్ సమన్వయంతో పనిచేసి ఓటర్ సర్వేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ కేదారనాథ్ పాటిల్, మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి, సర్పంచ్ చరణ్ కుమార్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మహంకాళి, మాజీ యువత అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి వరుణ యాగంలో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**యాదగిరిగుట్ట, జూలై 23 (తెలంగాణ వాణి):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించిన వరుణ యాగంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆలయ వేదపండితుల వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, చెరువులు, కుంటలు, జలాశయాలు నిండి ప్రజలకు నీటి కొరత లేకుండా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, లడ్డూ ప్రసాదం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, వరుణ యాగం రాష్ట్ర శ్రేయస్సు కోసం నిర్వహించే పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, యాదాద్రిని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల హాస్టల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి: తెలంగాణ రక్షణ సేన

**జమ్మికుంట, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సేన మండల అధ్యక్షుడు అంబల హరీష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, హాస్టల్‌లో విద్యార్థినులకు అందిస్తున్న భోజనంలో పురుగులు కనిపిస్తున్నాయని, నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని ఆరోపించారు. తాగునీరు, వినియోగ నీటి కొరత కారణంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యలపై హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఫిర్యాదు చేసే విద్యార్థులు, తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మండల, విద్యాశాఖ అధికారులు హాస్టల్‌ను సందర్శించి సమస్యలను పరిష్కరించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. డిమాండ్లను పట్టించుకోకపోతే తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అంబల హరీష్ హెచ్చరించారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి. కలెక్టర్

### ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల: జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి )**
జగిత్యాల ధరూర్ ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని విద్యార్థులకు అనుకూలంగా ఉండే విధంగా కిచెన్ షెడ్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా నిర్మించాలని నిర్మాణం పనులలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, గుత్తే దారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బొంతుపల్లిలో బస్ సర్వీసు ప్రారంభం

**రైతులకు కల్వర్టు ప్రారంభించిన వొడితల ప్రణవ్**

**వీణవంక, జూలై 23, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గ్రామాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గురువారం వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో జమ్మికుంట--గద్దపాక మార్గంలో నడిచే ఆర్టీసీ బస్ సర్వీసును వొడితల ప్రణవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో టికెట్ తీసుకుని ప్రయాణించారు. మహిళలను ఉద్దేశించి మహాలక్ష్మి పథకం సహా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీయగా, పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో రూ.8 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు. ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల వ్యవసాయ భూములకు రాకపోకలు సులభతరం అవడంతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పనిని వెంటనే మంజూరు చేయించేందుకు కృషి



చేసిన ప్రణవ్‌కు గ్రామస్థులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని గుర్తు చేశారు. మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సదుపాయాలను విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు



అందించాలనే ఉద్దేశంతో కొత్త బస్ సర్వీసులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, గ్రామస్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బొంతుపల్లి బస్ సర్వీసు మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రణవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పాశమైలారం పారిశ్రామిక వాడలో బిస్లరీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

- బిస్లరీ పరిశ్రమల్లో అక్రమంగా తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి
- యాజమాన్యం మొండివైఖరి వీడాలి
- జులై 25న సంఘీభావ సభ ను జయప్రదం చేయండి
- సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్

**పటాన్ చెరు, జూలై 23, (తెలంగాణ వాణి)**
బిస్లరీ పరిశ్రమల్లో యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను తక్షణమే తీసుకోవాలని, కార్మికులకు న్యాయం చేయాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు, బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు .గత 43వ రోజు సమ్మె సందర్భంగా పాశమైలారం పారిశ్రామిక వాడలో బిస్లరీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. చట్ట విరుద్ధంగా తొలగించిన కార్మికులను తీసుకోవాలన్నారు. మాకు న్యాయం కావాలి, యాజమాన్యం మొండి వైఖరి నశించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా యూనియన్ పెట్టుకుంటే ఉద్యోగాలు పీకేస్తారా... సిగ్గు సిగ్గు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ బిస్లరీ కార్మికులకు న్యాయం జరిగే వరకు శాంతియుతంగా తమ నిరసన పోరాటం కొనసాగిస్తామని అన్నారు.




కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి యూనియన్ పెట్టుకోవడమే నేరమా అని ప్రశ్నించారు. యాజమాన్యానికి చట్టాలంటే గౌరవం లేదని అన్నారు. చట్టాలను అమలు చేయించ వలసిన కార్మిక శాఖ ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తొలగించిన కార్మికులను తక్షణమే భేషరతుగా విధుల్లోకి తీసుకోవాలి లేదా పోరాటాన్ని తీవ్రతను చేస్తామని హెచ్చరించారు. ఈనెల 25వ తేదీన బిస్లరీ కార్మికుల సమ్మె పోరాటానికి సంఘీభావంగా సభ నిర్వహిస్తున్నామని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి నాయకులు నాగరాజు ప్రవీణ్ సతీష్ అజయ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## డిండి లో రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసన కార్యక్రమం

**డిండి జులై 23( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వ అరెస్టు కు నిరసనగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి యుత నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ తేదీ అమరుల యాదిలో బస్సు యాత్ర ప్రదర్శన సభను జయప్రదం చేయండి

**పాండవుల లక్ష్మణ్ గౌడ్**



**రాజపేట జూలై: 23(తెలంగాణ వాణి విలేఖరి)**
తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం హక్కుల కోసం పనిచేసి అమరులైన కల్లుగీత కార్మిక సంఘం నాయకులను స్మరిస్తూ వారి గ్రామాలలో సభలను నిర్వహిస్తూ వారి ఆశయాలను మరొక్కసారి మననం చేస్తూ వృత్తి రక్షణ కోసం హక్కుల సాధన కోసం పునరాంకితం సంఘం నాయకులు గీత కార్మికులు కావడానికి ఆగస్టు 2 మానుకోట జిల్లా కేంద్రంలో ప్రారంభమై ఆగస్టు 18న హైదరాబాదులో పాపన్న జయంతిన ముగుస్తున్న ఇట్టి యాత్ర ఆగస్టు 9న భువనగిరి పట్టణ కేంద్రం కు విచ్చేస్తున్న సందర్భంలో పెద్ద ఎత్తున ప్రదర్శన వినాయక చౌరస్తా సభ కార్యక్రమాన్ని కల్లుగీత కార్మిక సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ బత్తిని సత్యనారాయణ గౌడ్ బుడిగ పెంటయ్య గౌడ్ సిల్వేరు బాలరాజు గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం ఉప అధ్యక్షులు భీమ గాని గోపాల్ గౌడ్, రంగా నరేష్ గౌడ్ ,రంగ నరేష్ గౌడ్ నమిలే కేదార్ గౌడ్, బుడిగే కనకయ్య, కోరు కొప్పుల వెంకటేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం యువ నాయకులు పాండవుల సాయి ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు



**శంకరపట్నం, జూలై 23 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా శంకర పట్నం మండల కేంద్రం కేశవపట్నం తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి. మహబూబ్ అలీ కుమారుడు ఇటీవల హైదరాబాద్ నగరంలో ప్రమాదంలో మృతి చెందాడు. కాగా ఆయన కుటుంబాన్ని మండల నాయ కులతో కలిసి గురువారం కరీంనగర్ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు మోరే ప్రభాకర్ పరామర్శించారు. మృతుడి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సానుభూతి పలికి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఎదిగిన ఒక్కగానొక్క కొడుకు మరణం కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. యూనస్ మరణ వార్త, అలీ సేవలను కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు కంచె శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి సమాచారం అందించామని, తెలుగుదేశం పార్టీ మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కదిరే కొమరయ్య, గోపి వీరమల్లు, ఎండి సాబీర్, రాచర్ల సమ్మయ్య, దాసారపు సాగర్ తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

### ధర్మపురిలో ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల: జులై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు, 33 పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇంటింటా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించి, ప్రజలు నింపిన ఫారాలను ఆగస్టు 3లోపు సంబంధిత బీఎల్వోలకు తప్పనిసరిగా అందజేయాలని కోరారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్వోలు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొంతమంది ఓటర్లు ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, ఇతర ప్రాంతాలకు మారారని లేదా వేరే ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్వోల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు సంబంధిత ఫారంలో తమ ప్రస్తుత వివరాలను పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. వేరే



ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో నమోదు చేయడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3లోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్వోకు అందజేసి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, బీఎల్వోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

**నేరెళ్లలో నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల: జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ధర్మపురి నియోజకవర్గంలోని నేరెళ్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, భవనాల రూపకల్పన, తరగతి గదులు, వసతి గృహాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటును సంబంధిత అధికారులతో సమీక్షించారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు అత్యుత్తమ వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి పనిని బాధ్యతాయుతంగా నిర్వహించాలని



సూచించారు. నిర్మాణ ప్రాంతంలో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనపై ప్లాన్ మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్ శ్రీనివాస్, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాతవాహన కామర్స్ పరిశోధక విద్యార్థి బోనాల అనిల్‌కు పిహెచ్‌డి పట్టా

**కరీంనగర్, జులై 23 (తెలంగాణ వాణి)**
శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్య శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బోనాల అనిల్ "తెలంగాణలోని ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల పనితీరు -- ఒక తులనాత్మక అధ్యయ నం"అనే అంశంపై కామర్స్ విభాగాధిపతి,బి ఓ ఎస్, సహాయ ఆచార్యులు డా. డి. హరికాంత్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనా గ్రంథానికి గాను శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్ర విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్డీ) డిగ్రీకి అర్హత సాధించినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.డి. సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ తన పరిశోధనకు సహకరించిన ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ కి,రిజిస్ట్రార్ సతీష్ కుమార్



కి,కళాశాల ప్రిన్సిపాల్ కి అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం ఎక్కువ

### జమ్మికుంటలో ట్రామా కేర్‌పై మెడికవర్ వైద్యుల అవగాహన సదస్సు




**జమ్మికుంట జులై 23,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**
ప్రమాదాల్లో గాయపడిన బాధితులను ప్రమాదం జరిగిన తొలి గంటలోపు, అంటే “గోల్డెన్ అవర్”లో ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు తెలిపారు.బుధవారం జమ్మికుంటలో ట్రామా కేర్ (అత్యవసర వైద్యం)పై నిర్వహించిన అవగాహన సదస్సులో న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ దిలీప్ రెడ్డి, కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ పాల్గొని రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ప్రమాదం జరిగిన వెంటనే అన్ని వైద్య విభాగాల సేవలు అందుబాటులో ఉండే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి బాధితులను తరలిస్తే తక్షణమే సమగ్ర చికిత్స అందించి ప్రాణాలను కాపాడడం సులభమవుతుందని వారు పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం అమూల్యమని, సరైన సమయంలో తీసుకునే నిర్ణయాలే రోగిని మృత్యువు నుంచి రక్షిస్తాయని వైద్యులు తెలిపారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్‌తో పాటు మనోజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రారంభం అయిన రెండో విడత వృత్యంతర శిక్షణ



**పటాన్ చెరు, జూలై 23 (తెలంగాణ వాణి):**
పటాన్ చెరు మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు రెండో విడత వృత్త్యంతర శిక్షణ గురువారం నాడు విజయవంతంగా ప్రారంభం అయింది. పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ పర్యవేక్షణలో నిర్వహించనున్న ఈ శిక్షణలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ ప్రాధాన్యతలు, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన, విద్యార్థి కేంద్రిత అభ్యసన విధానాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తారు.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కృష్ణ మోహన్ రావ్ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లం, గణిత బోధనలో విద్యార్థి కేంద్రిత పద్ధతులను అనుసరించి కనీస అభ్యసన సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్‌లు జ్యోతి, దేవదాస్, భగత్ సింగ్, నరేష్, హిమబిందు, తదితరుల తో పాటు మండలం లోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎండి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటు నమోదు క్యాంపు



**పటాన్ చెరు, జూలై 23,(తెలంగాణ వాణి):**
ప్రతీ ఒక్కరి ఓటు హక్కు నమోదు చేసుకునేలా ఎం డీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి పృథ్వీ రాజ్ తెలిపారు. గురువారం నాడు క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని అన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎన్నికల జాబితాలో నమోదు కావాలనే లక్ష్యంతో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పటాన్‌చెరు పట్టణంలో శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు, సుమారు 30 మంది బీటెక్ విద్యార్థులను స్వంత ఖర్చులతో వాలంటీర్లు గా నియమించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నట్లు చెప్పారు. ఈ వాలంటీర్లు బి ఎల్ ఓ లకు తోడ్పాటు గా ఇంటింటి ఎన్యూమరేషన్ ప్రక్రియలో సహకరిస్తూ, ఎస్ ఐ ఆర్ ఫారాలు నింపడం, అవసరమైన పత్రాలను పరిశీలించడం, ప్రజలకు అవగాహన కల్పించడం, పూర్తి చేసిన దరఖాస్తులను ఈ సీ ఐ యాప్ లో అప్లోడ్ చేయడం, సందేహాలకు సమాధానాలు ఇవ్వడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. అదే విధంగా, ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి సమాచారం అందించేందుకు ఎం డీ ఆర్ ఫౌండేషన్ ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి, ఫార్ములు నింపడం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హత ఓటర్లకు ప్రత్యేక సహాయం అందిస్తున్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటు నమోదు కావాలన్నారు. ఏ ఒక్క ఓటు కూడా వృథా కాకూడదు, అనే లక్ష్యంతో బి ఎల్ ఓ లకు అవసరమైన చోట వాలంటీర్లను అందుబాటులో ఉంచుతూ, ఎస్ ఐ ఆర్ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు. ప్రజల ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా, ప్రజలకు పూర్తి సహకారమే ధ్యేయంగా తమ ఎం డీ ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల తోనే ఉంటుందన్నారు.

# ఎస్ఐఆర్‌లో పాల్గొనండి. అభివృద్ధిలో భాగస్వాములు కండి

- ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎస్ఐఆర్ అవగాహన కోసం 30 ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్






**పటాన్ చెరు, జూలై 23, (తెలంగాణ వాణి):**
ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటు ప్రాణాధారమని, ఓటు హక్కును పరిరక్షించు కోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజక వర్గంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ (రాజూవఎఖుశ్రీ ×త్వఅంఖజవ =వజఖంఖశీఅ) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, ఆగస్టు 3వ తేదీ లోపు తమ దరఖాస్తులను పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్ చెరు డివిజన్ లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐఆర్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 30 ప్రచార రథాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఆ భాగస్వామ్యానికి తొలి మెట్టు ఓటు హక్కేనని స్పష్టం చేశారు.పటాన్ చెరులో శాశ్వతంగా నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ ప్రక్రియలో పాల్గొనని వారు తమ విలువైన ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి, పటాన్చెరు అభివృద్ధి ప్రస్థానంలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది డివిజన్లు, మూడు మున్సిపాలిటీలు, రెండు మండలాల్లోని ప్రతి వార్డు వరకు ఈ ప్రచార రథాలు చేరుకుని ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. అలాగే ప్రార్థనా స్థలాలు, క్రీడా ప్రాంగ ణాలు, విద్యా సంస్థలు, పార్కులు, మార్కెట్లు, పారిశ్రామిక ప్రాంతా లు తదితర ప్రజా ప్రదేశాల్లో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను విస్తృతంగా తెలియ జేస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంబరాలకు స్వస్తి.. సేవా దృక్పథంతో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్:జులై 23 (తెలంగాణ వాణి)**
సంబరా లు కాదు.. సేవా కార్యక్రమా లు చేయండి అనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలను ముందస్తుగా అత్యంత నిరాడంబరంగా,పూర్తిగా సేవా దృక్పథంతో నిర్వహిం చారు.?బిఆర్ఎస్‌వీ కోఆర్డి నేటర్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నగరంలోని నియో హెల్పింగ్ హాండ్స్ బాలల సంరక్షణ కేంద్రంలో ఈ సేవా కార్యక్ర మం చేపట్టారు.ఈ సంద ర్భంగా కేంద్రంలోని పిల్లలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు.??ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ముఖ్య అతిథులుగా హాజ రై వారి చేతుల మీదుగా చిన్నారులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కేటీఆర్ జన్మదిన వేడుకలను ఎలాం టి ఆర్భాటాలకు పోకుండా, కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితం చేయాలని ఆయన




స్పష్టమైన పిలుపు నిచ్చారని గుర్తుచేశారు.ఆ స్ఫూర్తితోనే ముందస్తుగా ఈ కార్యక్రమాలు చేపట్టా మని,భవిష్యత్తులోనూ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కష్టాల్లో ఉన్న ప్రజలకు,నిరుపేద విద్యార్థులకు,ఆశ్రిత బాలల కు అండగా నిలిచేలా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,దేశ రాజకీయా ల్లో మరిన్ని ఉన్నత పదవు లు అధిరోహించాలని మనసారా ఆకాంక్షించారు. ?తమకు రెండు నెలలకు సరిపడా సరుకులు అంద జేసిన సమయంలో చిన్నారుల మొఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఉత్సాహంగా హ్యాపీ బర్త్‌డే కేటీఆర్ లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ నినాదాలు చేస్తూ తమ సంతోషాన్ని పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గందె మాధవి మహేష్,బీఆర్ఎస్‌వీ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడు చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్,మీర్ షౌకత్ అలీ, ఆర్.రవి గౌడ్,గంగాధర చందు,నారదాసు వసంత రావు,మల్లెంకి శ్రీనివాస్,చేతి చంద్రశేఖర్,అన్వేష్,విక్రమ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



# వేగనిరోధకాలా లేక ప్రమాద కారకాలా?

### ప్రమాదాలకు నిలయంగా స్పీడ్ బ్రేకర్లు

**శంకరపట్నం:జూలై 23 (తెలంగాణ వాణి)**
వేగాన్ని నిరోధించి ప్రమాదాలను నివారించడానికి వేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నా యి.ఇవి వేగనిరోధకాలా లేక ప్రమాద కారకాలా? అనే ప్రశ్న ప్రజల్లో లేవనెత్తుతోంది. కరీంనగర్ జిల్లా,శంకర పట్నం మండలంలో జాతీ య రహదారి 563 మర మ్మతుల్లో భాగంగా తాడిక ల్ నుండి కేశవపట్నం శివారు ఫ్లైఓవర్ వరకు రెండు విడతల్లో రెండుసార్లు తారు వేశారు.ఇందులో భాగంగా ప్రమాదాలు సంభవించే చోట కేశవప ట్నం బస్టాండ్ వద్ద రెండు స్పీడ్ బ్రేకర్లు వేశారు. పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు బస్టాండ్ సమీపంలోని స్పీడ్ మాత్రమే మార్కింగ్ చేసి వదిలేశారు.ఇంకా కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఒక స్పీడ్ బ్రేకర్,తాడికల్ గ్రామంలో రెండు స్పీడ్ బ్రేకర్లు వేసి స్పీడ్ బ్రేకర్ల సూచికలు లేకుండా,స్పీడ్ బ్రేకర్లు ఉన్నట్లుగా మార్కింగ్ చేయకుండా లక్షణంగా వదిలేశారు.దీంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదా రులు స్పీడ్ బ్రేకర్ల గమనా నికి దూరమై ప్రమాదాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా సమాంతరంగా మట్టిని(సైడ్



బర్మ్) పోసి చదును చేయడం వదిలి వేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలతో పాటు గా రోడ్డును ఎక్కి దిగడంలో నాన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.వంకాయ గూడెం గ్రామంలో బీజేవైఎం యువ కులు స్వచ్ఛందంగా రోడ్డుకి మట్టిని పోసి చదును చేసి కొంతమేరకు ప్రమాదాల నివారణకు తమవంతుగా కృషి చేశారు.గురువారం రాత్రి ఓ వాహనదారుడు కేశవపట్నం గ్రామంలో నుండి తాడికల్ వైపు బైక్ పై వెళుతుండగా అంబేద్కర్ విగ్రహం సమీపంలోని స్పీడ్ బ్రేకర్ కనిపించకపోవడంతో ఎత్తేసి రోడ్డుపై పడిపోవడం తో తీవ్ర గాయాల పాలై రక్తస్రావం జరిగిందని,పక్కనే ఉన్న స్థానికులు గమనించి రోడ్డు నుంచి స్థానిక ఆసుప త్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారని లేదంటే వెన కాల వచ్చే వాహనాలతో తనకు పెను ప్రమాదం సంభవించేదని ప్రమాదానికి గురైన వ్యక్తి సంపత్ తెలి పాడు.వెంటనే రోడ్డు భద్రత అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్ల సూచికలు ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాల్సిందిగా వాహనదారులు కోరుతు న్నారు.



# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి

- ఆగస్టు పదిన జైలు భరో కార్యక్రమాన్ని విజయ వంతం చేయండి
- సిఐటియు జిల్లా కార్యదర్శి ముకుంద రెడ్డి పిలుపు

**శంకరపట్నం, జూలై 23 (తెలంగాణ వాణి)**
రైతు డిస్కామ్ ను రద్దు చేయా లని,విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ కుట్రలను వ్యతిరేకించాలని,రైతంగా నికి,కార్మికులకు తీవ్రంగా నష్టం చేసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరిం చుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి ముకుం ద రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండ లంలోని తాడికల్ గ్రామంలో గురువారం సిఐటియు, రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెలమరెడ్డి రాజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మైదం శెట్టి యుగేందర్ అతిథులుగా హాజరయ్యారు.రైతు డిస్కామ్ ను రద్దు చేయాలని,విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ కుట్రలను వ్యతిరేకించాలని, రైతంగా నికి,కార్మికులకు తీవ్రంగా నష్టం చేసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరిం చుకోవాలని,నాలుగు లేబర్ కోడులను,విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వము కార్పొరేట్లకు అనుకూలమై విద్యుత్ సవరణ బిల్లు




2025న ప్రతిపాదించింద న్నారు.విద్యుత్ చార్జీలను కేంద్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ద్వారా నిర్ణయి స్తుందని,అయితే ఈ విద్యుత్ సావరన్న బిల్లుతో కార్పొరేట్ సంస్థలు ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి చార్జీలు ముందుగానే వసూలు చేస్తారని అన్నారు. పీక్ అవర్ లో అధిక చార్జీలు వసూలు చేయనున్నారని తెలిపారు.టైం ఆఫ్ డే మీటరు.ఇది ఏ సమయం లో ఎంత విద్యుత్ వినియో గించారో నమోదు చేస్తుంద న్నారు.దీనివల్ల సామాన్య, మధ్యతరగతి గృహ వినియోగదారులకు,చిన్న పరిశ్రమలకు,రైతులకు చార్జీలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వామపక్ష పోరాట ఫలితం గా 2005 లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్యారెంటీ చట్టం రూపొందిం చింది.దీని ప్రకారం వ్యవ సాయ కార్మికులకు సంవత్స రంలో వంద రోజులు పని కల్పించాయి.ప్రస్తుతం రోజుకు 308 రూపాయలు చెల్లిస్తున్నారు.దేశంలో మొత్తం వ్యయంలో 90% కేంద్రం,10 శాతం రాష్ట్రాలు భరించాలి.ఈ పథకానికి ఏటా రూ. 2 కోట్ల 6 లక్షలు కేటాయించాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసి మహా త్మా గాంధీ పేరు తొలగించి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అశ్వీక మిషన్ గ్రామీణ్ (వి బి జి రామ్ జి) గా పేరు మార్పు చేయడమే కాక రాష్ట్రాల వాటా 40% నిధులను భరించాలని నిర్ణయించింద న్నారు.కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక,వ్యతిరేక విధానా లకు నిరసనగా ఆగస్టు 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో తాడికల్ గ్రామ శాఖ కార్యదర్శి కొమ్మరాజుల వెంకటేష్, ఇమ్మడి చక్రపాణి.బండి రవి. పప్పు రవి.సంపత్. రజిత రాగుల సామి.బండి ఎల్లయ్య శంకర్. రాజు. మల్లయ్య.కొమురయ్య. అంజి రావుల స్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి: కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం నిర్వహించిన బడిబాట సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో కనీసం 10 శాతం అదనపు నమోదు సాధించాలని, జూలై 31లోగా లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు అలవర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల పనితీరు, మౌలిక వసతులు, విద్యా నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## శిథిల భవనం చెత్తకుప్పగా మారింది.. పారిశుధ్య చర్యలు చేపట్టాలి: బీజేపీ



**నర్సంపేట, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):** నర్సంపేట పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న నీటిపారుదల శాఖ కార్యాలయ స్థలం చెత్త డంపింగ్ యార్డుగా మారిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆరోపించారు. చెత్త నుంచి వస్తున్న దుర్వాసనతో సమీపంలోని హనుమాన్ దేవాలయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.దోమలు, ఈగలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే చెత్తను తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని, శిథిల భవన స్థలాన్ని ఫెన్సింగ్ చేసి అక్రమ ఆక్రమణల నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆ స్థలాన్ని అభివృద్ధి చేసి హనుమాన్ దేవాలయ పాఠశాల విద్యార్థుల కోసం ఆటస్థలంగా కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సిపిఎస్ రద్దు కోరుతూ భారీ ర్యాలీ



**నిర్మల్, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకమై స్థానిక శివాజీ చౌక్ నుండి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఇంటి వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల తరపున సిపిఎస్ రద్దు గురించి వినతి పత్రాన్ని సమర్పించి ప్రభుత్వంతో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల యొక్క అభ్యర్థనను ముఖ్యమంత్రి గారికి విన్నవించాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వారు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సిపిఎస్ రద్దు గురించి ఇకముందు భారీ ఎత్తున ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వము సిపిఎస్ రద్దు చేసేంత మట్టుకు విడతలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని ఉపాధ్యాయ సంఘాల తరపున జడ్డిపోశెట్టి విన్నవించారు.

## దశల వారీగా గ్రామాల అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**






**భైంసా, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):** గ్రామాల సమగ్రాభివృద్ధే తన లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. భైంసా మండలంలోని దేగాం, బిజ్జూర్, లింగా గ్రామాల్లో పాఠశాల ప్రహరీ గోడ, మహిళా సమాఖ్య భవనాలతో పాటు పలు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఒక్కో గ్రామానికి రూ.50 లక్షల నుంచి రూ.కోటికి పైగా అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం దేగాం జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. లింగా గ్రామంలో జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించి నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12 హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించిన మాత్మల్ పీహెచ్‌సీ



**ఎల్లారెడ్డి, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):** మాత్మల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శాంతకుమార్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలంలోని 12 హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సాధారణ అనారోగ్య సమస్యలకు చికిత్స అందించారు. అదేవిధంగా 14 ఏళ్లు నిండిన విద్యార్థులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకునే విధానాలపై విద్యార్థులకు సూచనలు చేశారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూలై 23 (తెలంగాణ వాణి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, పాఠశాలల్లో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి ఎలాంటి పొరపాట్లు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, జలసిరి పనులను వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.లక్షెట్టిపేటలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అత్యవసర విభాగం, వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలంలో అంటువ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్‌తో కలిసి అమృత్ 2.0 పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వంటశాలను పరిశీలించి పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం పేరుతో ఎంపీని అవమానించడం బాధాకరం: పైడిమల్ల నర్సింగ్



**మందమర్రి, జూలై 23 (తెలంగాణ వాణి):** అంబేద్కర్ సంఘం పేరుతో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణపై హెచ్చరికలు చేస్తూ అవమానించడం బాధాకరమని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమానికి హాజరైన ఎంపీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం అవగాహన రాహిత్యమేనని విమర్శించారు. అంబేద్కర్ పేరుతో దళితుల ఐక్యతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ట్రస్ట్ నిర్వహించిన సేవా కార్యక్రమానికి హాజరైన ఎంపీపై రాజకీయ రంగు పులమడం సమంజసం కాదన్నారు అదే సమయంలో నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సంఘీ సంతోష్, కనకం రాజు, మద్దెల విజయ్, సుద్దాల రాజ్‌కుమార్, సోమారపు సామిల్, జుమ్మడి విశ్వనాథ్, దుర్గ మల్లయ్య, తుంగపిండి విజయ్, గడ్డం శ్రీనివాస్, చిప్పకుర్తి శశిధర్, కంది ప్రదీప్, రెడ్డి రాజుల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్

**మందమర్రి, జూలై 23 (తెలంగాణ వాణి):** మందమర్రి ఏరియాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాపల్ శాఖ నూతన బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి. కళారామన్ గురువారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు ఎస్‌బీఐతో ఉన్న సుదీర్ఘ అనుబంధం వల్ల కార్మికులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ సత్సంబంధాలు భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# 30 ఏళ్ల తాగునీటి సమస్యకు పరిష్కారం

- ముదిగుంటలో నూతన బోర్‌వెల్, మోటార్ల ఏర్పాటు
- సర్పంచ్‌కు మహిళల ఘన సన్మానం



**మంచిర్యాల, జూలై 23 (తెలంగాణ వాణి):** జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సుమారు 30 ఏళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో సర్పంచ్ ఆకుల రవికుమార్ ఆధ్వర్యంలో నూతన బోర్‌వెల్, మోటార్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.తాగునీటి సమస్యను పరిష్కరించాలని సామాజిక కార్యకర్త దూట భీమరాజు పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వినతిపత్రాలు సమర్పించారు. సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్ ఆకుల రవికుమార్, పాలకవర్గ సభ్యులు, అధికారుల సహకారంతో బోర్‌వెల్ మంజూరు చేయించి ప్రారంభించారు.దీంతో హర్షం వ్యక్తం చేసిన గ్రామ మహిళలు సర్పంచ్ ఆకుల రవికుమార్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల రక్షణే టిజెఎ ధ్యేయం

- వృద్ధులకు అన్నదానం చేసిన జర్నలిస్టులు
- 12వ ఆవిర్భావ వేడుకల్లో కేక్ కట్ చేసిన జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్



**మంచిర్యాల, జూలై 23 (తెలంగాణ వాణి):** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టిజెఎ) ధ్యేయమని జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ అన్నారు. టిజెఎ 12వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని గురువారం మంచిర్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వృద్ధులకు అన్నదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ నాయకత్వంలో టిజెఎ రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదుగుతోందని నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన రక్షణ కోసం అసోసియేషన్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు సారంగరావు, దేగ ఆంజనేయులు, గట్టయ్య, గంగులు, అమర్నాథ్ రెడ్డి, గౌతం, పురుషోత్తం, ప్రేమ్ జీవన్, సతీష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక వ్యక్తికి ఒకే ఓటు

- ఎన్యుమరేషన్ ఫారాలు వెంటనే బీఎల్ఓలకు అందజేయాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జులై : 23 ( తెలంగాణ వాణి ప్రతినిధి )** జిల్లాలో రెండు చోట్ల ఓటు హక్కు నమోదైన (డబుల్ ఓటర్లు) వారు వెంటనే ఒకే ప్రాంతంలో ఓటు కొనసాగించేలా నిర్ణయం తీసుకుని, మరో ప్రాంతంలోని ఓటును తొలగించేందుకు అవసరమైన ఎన్యుమరేషన్ ఫారాలను రెండు, మూడు రోజుల్లోగా సంబంధిత బూత్ లెవల్ అధికారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక వ్యక్తికి ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలని, రెండు చోట్ల ఓటు కొనసాగించడం ఎన్నికల చట్టానికి విరుద్ధమని స్పష్టం చేశారు. అర్బన్ లేదా గ్రామీణ ప్రాంతంలో ఎక్కడ ఓటు కొనసాగించాలనుకుంటున్నారో సంబంధిత ఓటర్లు వెంటనే నిర్ణయం తీసుకోవాలని, ఈ అంశంపై రాజకీయ పార్టీలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం జిల్లాలో ఓటరు జాబితాలో ఉన్న లోపాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా సమస్యలు లేవని, మావల, ఆదిలాబాద్ అర్బన్ ప్రాంతాల్లో మాత్రమే కొన్ని స్వల్ప వ్యత్యాసాలు గుర్తించినట్లు పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా 2025 ఓటరు జాబితా ప్రకారం 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న కేంద్రాలను మాత్రమే పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదన ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రొఫార్మాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు అందజేశామని చెప్పారు. మరణించిన, చిరునామా మారిన ఓట్ల తొలగింపు అనంతరం మిగిలే తుది ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన చోట్ల మాత్రమే పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడతామని వివరించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేశామని, గుర్తించిన వ్యత్యాసాలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు, సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు, ఆర్డిఓ జగదీశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలందప్రియ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రాకేష్, బండి దత్తాత్రేయ, గుడిపల్లి నగేష్, మహమ్మద్ జకరియా, దీపక్, ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఆధారిత పాలనతోనే సుపరిపాలన సాధ్యం: కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి):** సాంకేతికత, కచ్చితమైన డేటా విశ్లేషణ, పారదర్శక విధానాల అమలుతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నీతి--తార' సామర్థ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశంలో పాల్గొన్న ఆయన, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారానే క్షేత్ర స్థాయిలో సుపరిపాలన సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి, సమస్యలను శాస్త్రీయంగా గుర్తించి సత్వర పరిష్కారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్ రాథోడ్, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, మాస్టర్ ట్రైనర్ నర్సింగ్ దాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నూతన జనరేటర్ ప్రారంభం



**నిర్మల్, జూలై 23 (తెలంగాణ వాణి ప్రతినిధి)** జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన జనరేటర్‌ను జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) రాథోడ్ రమేష్ గురువారం ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి జనరేటర్‌ను వినియోగంలోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, విద్యుత్ అంతరాయాల సమయంలో కూడా కలెక్టరేట్‌లోని కార్యాలయాల పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు ఈ నూతన జనరేటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ కార్యాలయాల పనితీరులో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రవీణ్, సిబ్బంది పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com